


Dangeti. Ratna Rau garu





# నిర్మాతలు:

డైరెక్షన్:

బి. యన్. రెడ్డి

కథ - సినేరియో - ఫొటోగ్రఫీ - ఎడిటింగ్:

రామనాథ్

ఆడియోగ్రఫీ - ఆర్టు డైరెక్షన్:

శేఖర్

పాటలు - మాటలు:

సముద్రాల వెంకటరాఘవాచార్య

సంగీతము:

చిత్తూరు వి. నాగయ్య

ప్రొడక్షన్ చీఫ్:

కె. వి. రెడ్డి, బి. యస్‌సి. ఆనర్సు

ప్రొడక్షన్:

న్యూటోన్ స్టూడియోస్, మద్రాస్

లెబొరేటరీ:

భూబన్ కార్

# పాత్రధారులు

| | | |
|---|---|---|
| కుమారి | — | సరస్వతి |
| మాలతి | — | పార్వతి |
| గిరి | — | సత్యం |
| నాగయ్య | — | పంతులు |
| దొరసామి | — | గోపాలకృష్ణయ్య |
| లింగమూర్తి | — | నాగేశ్వరరావు |
| గౌరీపతిశాస్త్రి | — | పిచ్చయ్య |
| సుబ్బారావు | — | బ్రహ్మం |
| నరసింహారెడ్డి | — | నరసయ్య |
| సత్యనారాయణ | — | సబ్ ఇన్‌స్పెక్టరు |
| చంద్రశేఖరం | — | జమీందారు |
| పార్వతీబాయి | — | సుబ్బమ్మ |
| శేషమాంబ | — | గంగమ్మ |
| రాజరత్నం | — | లక్ష్మి |
| ఎ. రామారావు | — | గాంధారకథగాడు |

పి. రామారావు, అప్పలస్వామి;
నీలకంఠదాసు, హుస్సేన్‌రెడ్డి

(ఇంకా మరికొందరు)

# సుమంగళి

## (కథాసంగ్రహము)

*

సత్యమూ పార్వతీ మేనమామా మేనత్తపిల్లలు. పార్వతితల్లిపోయిన దగ్గ ర్నుంచీ మేనమామల యింట్లోనే పెరుగుతోంది. మేనమామ గోపాల కృష్ణయ్య, మేనత్త సుబ్బమ్మ ఆయిద్దరినీ ఒక్కలా పెంచుతున్నారు. ఆ యిద్దరిపిల్లల అన్యోన్యం అనురాగం ఇంతంతకాదు. ఈడూజోడూ అంద చందాలూచూచి వారిద్దరినీ ఆలుమగలుచెయ్యాలని యింట్లో అనుకున్నారు. వారి వారు ఊరకొట్టారు. పార్వతి బావమొగుడవుతాడంటే లోపల పొంగి పోయింది.

కాని—కథ మరోలా నడుస్తున్నది. సత్యం పెద్ద చదువుకోసం ...ట్నానికివెళ్లి అక్కడ సరస్వతి అనే పిల్లసహవాసం పట్టాడు. వారిద్దరూ ...టితే ఒకచోట. పాడితే ఒకపాట. అలా మమేకంగా వుంటున్నారు. ...రిచయం ప్రేమగా మారిపోతున్నది: ఈసంగతి కపిలేశ్వరంలోవున్న సత్యం ...టుంబంలో ఎవరికీ తెలీదు. సత్యం పట్టపరీక్షలో కడతేరి ఐ. సి. యస్. ...రీక్షకు వెడుతూ మద్రాసకు చేరాడు. అంతకుముందే సరస్వతి అతని ...కం ఎదురుచూస్తూవుంది. సరస్వతీ, ఆమె తండ్రి నాగేశ్వరరావూ అతన్ని ...క్కరించారు. మరునాడు రాత్రికి వారింటిలోనే విందు. భోజనానంతరం ...రస్వతీ-సత్యం తోటలో వెన్నెల్లో కూచుని మాటాడుకుంటున్నారు. ...న్నుంచిరాగానే ఆమెను పెళ్లాడతానని సత్యం ఆమెకు వాగ్దానం ...డు. వారి వివాహాన్ని గురించే మాట్లాడుతూన్న నాగేశ్వరరావు సత్యం ...స్వతిని పెళ్లాడదని ఆయన మిత్రుడు పంతులుగారితో పెళ్లిపెట్టాడు.

సరస్వతి బాలవితంతువు. సంఘపరిత్యక్త. ఆసంగతి వారిద్దరికీ తెలీదు. తెలిస్తే సత్యం సాహసించలేడని ఆయన అనుమానం.

మరుసటిరోజు వుదయం తండ్రీ కూతురూ సత్యాన్ని ఢిల్లీకి సాగనంపి తిరిగివస్తూవుండగా వారు డబ్బుదాచుకున్న బ్యాంకి దివాలాతీసిన సంగతి పత్రికద్వారా తెలిసింది. నాగేశ్వరరావు నడుములు విరిగిపోయినయి. ఆ మనోవ్యాధితోనే ఆతను మంచంపట్టాడు. తన తోబుట్టువు లక్ష్మిని రమ్మని కపిలేశ్వరానికి జాబు వ్రాశాడు. వచ్చేలోగానే మృత్యువు ఆతన్ని మ్రింగివేసింది.

లక్ష్మి, ఆమె మొగుడు నరసయ్య వచ్చి సరస్వతిని కపిలేశ్వరానికి ప్రయాణం కట్టించారు. మాటవరుసను సరస్వతి మేనత్తతో తన పెళ్లిసంగతి చెప్పింది. ఆమె ఆశ్చర్యపోయింది. సరస్వతి కాసంగతే అర్థం కాలేదు. లక్ష్మి పూసగ్రుచ్చినట్టు సరూపూర్వచరిత్ర విశదంచేసింది. సరస్వతి ఆశాసౌధాలన్నీ ఒక్కసారి కూలిపోయినయి.

కపిలేశ్వరం సరస్వతికేమీ ఆనందదాయకంగా లేదు. ఆవూరిలోనే పూర్వం ఆమె చిన్నతనం గడిచిందనికూడా ఆమె యెరగదు. సత్యంది ఆవూరేగనక అక్కడ అతన్ని కలుసుకోవచ్చుననే ఆశతోనే ఆవూరు వెళ్లింది. కాని అక్కడి పరిస్థితులు ఆమెకు నరకంకంటే ఘోరంగావున్నయి. ఆమె వేషభూషలు వూరివారికి నచ్చలేదు. పైపెచ్చు మేనత్త ఆడపడుచు, గంగమ్మ


# సుమంగళి

మహంకాళివలె ఆమెను అయినదానికీ కానిదానికీ కష్టపెడుతున్నది అలాగే ఓర్చుకుంటున్నా, మూలిగేనక్క మీద తాటికాయవలె పిచ్చయ్య వెకిలిచేష్టలు ఆమెకు మరీ దుస్సహంగావున్నయి.

పిచ్చయ్య గంగమ్మ కొడుకు. ఘోటకబ్రహ్మచారి. అశక్తదుర్జనుడు. సరస్వతి చక్కదనం అతణ్ణి ఆకర్షించింది. కామదేవత ఆవేశించింది. అతని ప్రజ్ఞలేమీ ఉపయోగించలేదు. అవూళ్లో వుండే మంత్రాలబ్రహ్మాన్ని సలహా అడిగాడు.

బ్రహ్మం నిజంగా మంత్రవేత్త కాదు. దెయ్యాల పోతన్న పేరుతో లోకాన్ని మోసగిస్తున్న రుద్రాక్షపిల్లి. సమయం దొరికిందికదా అని ఆలోచించాడు. స్త్రీవశ్యంకల్గించే కవచం ఇస్తానన్నాడు. కాని డబ్బు కావాలి. ఇంట్లో లక్ష్మి నగలు దొంగిలించి బ్రహ్మానికిచ్చి కవచం తెచ్చాడు. తంతంతా జరిపించాడు. మంత్రాలు పలుకుతూ సరస్వతిని సమీపించి— ఒకముద్దు— చెంప ఛెడీలని పేలిపోయింది.


ఇన్ని చెరలు పడుతున్న సరస్వతికి అవూళ్లో ఆనందమయి అయిన పార్వతి ఒక్కతే ఆధారం. ఎందుకో పార్వతికి సరూ అంటే అభిమానం. అవూరివాళ్లందరూ సరస్వతిని నిర్హేతుకంగా ఆడిపోసుకుంటున్నారని ఆమె నిశ్చయం. అందుకని వాళ్లతో పోట్లాడేది. సరస్వతితో కలిసివుండడానికి సంబరపడేది. ఆమెను సుఖపెట్టడానికి ఏత్యాగమైనా చేస్తాననేది. ఒకనాడు పార్వతి



సరస్వతి ఫోటోలు చూస్తూవుంది. సరస్వతి ఆ బొమ్మల వివరాలు చెప్తూ వుంది. క్రమంగా సత్యం ఫోటోవచ్చింది. అతడు తన్ను ప్రేమించాడనీ, ఢిల్లీనుంచి రాగానే పెళ్లిచేసుకుంటాడనీ — సరస్వతి చెప్పింది. పార్వతి సత్యాన్ని ప్రేమిస్తోందనీ, వారిద్దరూ బంధువులనీ ఆమెకు తెలీదు. పార్వతికి ఒక్కసారి కడుపు మండిపోయింది. తానంతగా ప్రేమించే స్నేహితురాలే తన సౌఖ్యంలో నిప్పులుపొయ్యటానికి కాచుకుని కూచుందని ఆమె తెల్సుకుంది. ఆమె కన్నులవెంట కన్నీరు కావేరిలా పారింది. సరస్వతి ఎందుకలా ఏడుస్తున్నావని ప్రశ్నించింది. కాని—సమాధానం చెప్పకుండానే పార్వతి వెళ్లిపోయింది.

ఆరాత్రి పార్వతిహృదయం తుపానునాటి సముద్రంలాగు సంక్షోభించింది. ఏం చెయ్యాలి? ఆబాధ వూహించవలసిందే కాని వర్ణించటానికి వీల్లేదు. తనబావ ఆమెను ప్రేమించాడు. పెళ్లిచేసుకుంటానని మాట యిచ్చాడు. తన నాతను ప్రేమించలేదు. తాను వారి సుఖానికి ఎందుకు అడ్డుకావాలి?—కాకూడదని నిశ్చయించుకుంది. చేతనైతే సరస్వతిని అతనితో కూర్చటానికి ప్రయత్నించదలచుకున్నది.

మరుసటిరోజు సత్యం వూరినుంచి వచ్చాడు. ఆవరకే పెళ్లి ప్రయత్నాలు చేస్తున్న తండ్రి పార్వతిని పెళ్లిచేసుకోమన్నాడు. కొడుకు వినలేదు. మాటలు ముదిరినయి. పట్టుదలలో తండ్రికి మించినకొడుకు. ఎంతమందిచెప్పినా




# సుమంగళి

వినలేదు. అలా అయితే యింట్లోనుంచి వెళ్లిపొమ్మన్నాడు తండ్రి. పార్వతి బతిమాలినా వొప్పుకోలేదు. సత్యం మారుమాటాడకుండా బైటికి వెళ్లిపోయాడు. పార్వతి దొడ్డిదారిని బావను కలుసుకుని సరస్వతి సంగతి చెప్పింది. ఆరాత్రి వారిద్దరినీ కలుపుతానంది.

అంతకుముందే సరస్వతికి సత్యంచేసినపని తెలిసింది. అప్పుడే తెలుసుకుంది, పార్వతి సత్యాన్ని ప్రేమిస్తున్నదని. సత్యంచర్యవల్ల ఎన్నియిబ్బందులు ముందు కల్గుతాయో ఆమె వూహించుకుంది. తన్ను సుఖపెట్టటానికి అంత త్యాగంచేసిన ఆ యిద్దరి సుఖానికీ తాను అడ్డంరాకూడదని నిశ్చయించుకుని ఆరాత్రే ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో బయలుదేరింది రైలులో. పార్వతివల్ల ఆ సంగతివిని అదే రైలులో సత్యం సరస్వతిని కలుసుకున్నాడు. ఆ యిద్దరూ రైలులో ఎక్కడంచూచాడు బ్రహ్మం. ఎంత బతిమాలుకున్నా ఎన్ని వాదోపవాదాలు జరిగినా సరస్వతీ సత్యం ఒకళ్లని ఒకళ్లు నచ్చచెప్పుకోలేకపోయారు. ఒకరాత్రివేళ సరస్వతి మార్గమధ్యంలో దిగి వెళ్లిపోయింది. ఎక్కడికో—

అక్కడ కపిలేశ్వరంలో మర్నాడు లక్ష్మి తన నగలూ, సరస్వతీ పోవడం తెలుసుకుంది. గంగమ్మ ప్రోత్సాహంమీద సరస్వతీ సత్యమే యీనగలు తీసుకుపోయివుంటారని చార్జీపెట్టారు. పోలీసులు విచారించినప్పుడు సత్యం ఆ నగలు తన



# సుమంగళి

కమ్మినట్టు బ్రహ్మం సాక్ష్యం యిచ్చాడు. ఆ నేరానికి సత్యాన్ని అరెస్టు చేసి జెయిలులో పెట్టారు.

సత్యం వెళ్లిన దగ్గర్నుంచీ పార్వతిని ఎవరికైనాసరే యిచ్చి పెళ్లి చెయ్యాలని ప్రయత్నిస్తున్న [గోపాలకృష్ణయ్య] ప్రయత్నాలకీ అపవాదు మరీ అడ్డయిపోయింది: చివరికి పిచ్చయ్యకే ఆమెనిచ్చి పెళ్లి చేయదల్చుకున్నాడు. పార్వతి ఎంత ఏడ్చినా మానడంలేదు. సరస్వతి ఏమైనదీ తెలియదు. సరస్వతీ సత్యం మళ్లీ కలుసుకుంటారా? బ్రహ్మం పిచ్చయ్యా చేసిన కుట్రకు శిక్షవుంటుందా? సత్యం జెయిలులోనుంచి విడుదలవుతాడా? పార్వతి ఎవర్ని పెళ్లాడుతుంది? సమాధానాలు తెరమీద చూడండి.

# పాటలు

(★ ఈ గుర్తుగల పాటలు నాగయ్యగారు పాడినవి.)

పార్వతి & సత్యం:—

పార్వ:—

పాడవే కోయిలా ప్రేమనూ
పులకరింపా మిటారివయసూ పాడవె మధురముగా
పాడవే కోయిలా పాడవే॥

సత్యం:— పాడకే, కోయిలా పాడకే.
పార్వ:— ఆఁ
సత్యం:— పాడకే, కోయిలా పాడకే.
పార్వ:— ఏం? పాడితే ఏం?
సత్యం:— (నవ్వు)
పార్వ:— ఓ! తమరా.
సత్యం:— ఆ! నేనే.
పార్వ:— కోయిల పాడితే ఏం, ? ఏం పాడమంటావ్?

సత్యం:—

పాడవే ప్రేమమా పాడవే
పేరాశా తెరమీసి ప్రేమా పాడవే
త్యాగమయమౌ ప్రేమా పాడవే పార్వతీ పాడవే॥

# సుమంగళి

పార్వ:—

అవునవు. సరిసరి. మంచీమాటా తరువులపై కెగసీ
ఫలములగోసీ చిలుకలబ్రదుకహ దోచుట మేలా
పలికితివాలే—ప్రేమయోగము చాలు నీ త్యాగమూ చాలులే॥

సత్యం:—

ఓహోహో, బాగాపల్కితివే నీవేమి చేసితివి
పూవులుచిదిమీ పూబోదయందము తేటులతేనియ దోచితివే
అది స్వార్థముకాదేమో త్యాగంబౌనేమో॥

పార్వ:—

చాలులే తీరుపూ చాలులే॥

సరస్వతి:—

రాధనువిడిచీ రాధనువిడిచీ రాధనిటు దయమాలీ విడిచీ
ఎచటికేగెదు గోపాలా
రేయిబవలూ నిదురలేకా నీకయిచూచుచు నసురుసురా నీ॥ రాధ॥

నీవె జగమని మదిలోపూనీ నీకై తనువూ మనసూనొసగీ
రాధిక సతమూ కొలుచునిన్నూ చలముమానీ
బిరాబిరా రావా రావా రాధనిటుదయమాలీ॥

సత్యం:—

ప్రేమమయమీ జీవనమూ త్యాగమయమీ జగమూ
ప్రేమనుమొలిచీ ప్రేమనుపెరిగే జీవనఫలమే మధురమూ॥

# సుమంగళి

క్రోధాసూయల కొండదారిలో తలక్రిందై సొదబడకా
సుఖదాయకమౌ వలపుటిరుసుపై జీవితరథమూ నడపుమా॥
ప్రేమేదైవము దైవమె ప్రేమా ప్రేమమె సుఖసాధనమౌగా ప్రేమ॥
కామరహితమౌ ప్రేమసాధనే జీవన్ముక్తి మార్గమూ॥ ప్రేమ॥

అంతర్నాటిక:—.

(సాధువు, సరస్వతి, సత్యం, ఆకాశవాణి, తదితరులు)

★ సాధు:—

ఆః తుడిచెదరా.... ఈగతిహీనకు నొసటా పసుపుకుంకుమలు॥ తుడి॥

సరస్వతి:—

అందచందములు దూరముచేసీ ఆశలన్నిటీగోసీ
హింపించెదరా ఒంటరిజేసీ జీవనరకమున ద్రోసీ॥

★ సాధు:—

తుడిచెదరా బ్రతుకే తుడిచెదరా
పెళ్లి సేయమని బతిమాలినదా పతి జీవించిన వలదనెనా
బొమ్మ పెళ్లివలె జరిగినదానికి ఈ పసికూనకు యాతనలా॥

సరస్వతి:—

నా మొఱ వినగాలేవా ప్రభో నాకిక శరణములేదా ప్రభో
చిమ్మచీకటా నా బ్రదుకునకే ఆశాకిరణమురాదా ప్రభో
నాగతి యిక యింతేనా॥



# సుమంగళి

పిచ్చయ్య:— బే(ట్రా॥

బే(ట్రాయి సామి దేవుడా నన్నేలినోడ॥

కాటమరాయుడ కదిరీనరసింహుడవే సైనయేటకాదని నిన్నే నమ్మితిరా॥ బే(ట్రా॥

శాపకడుపుననేరి పుట్టితి రాకాసిగాని - కోపాన సీరికొట్టితి

ఓవినన్ని నీళ్ళలోన యెలసియేగ తిరిగిపీవు బే(ట్రా॥

బాపనోళ్ల సదువులెల్ల బమ్మదేవర కిచ్చినోడ॥

పార్వతి:— వస్తాడే - మాబావ - వస్తాడే—రేపో - మాపో - వస్తాడే

వస్తాడే - మాబావ - వస్తాడే పరీక్షపాసై వస్తాడే॥

ఢిల్లీనుంచి వస్తాడే పరీక్షపాసై వస్తాడే॥

ఉల్లాసముగ ఆడిపాడి మల్లెపూవులా దండలువేసి

తీయతీయనీ పండ్లనొసగి చందమామలా అందముచిలికే

బావకు స్వాగతమిస్తానూ - ఇస్తానూ - బావకు స్వాగతమిస్తానూ॥

పూలతోటలో కోయిలవలుకూ క్రొత్తపాటతో మేళవించీ

పాడి ఆడుకొనగా—చిలుకలు కిలకిల నవ్వేనూ॥

ఐస్త్రీనుంచీ వస్తావే చీరెలు నగలూ తెస్తావా

కోరినవన్నీ తెస్తావా తెస్తాడూ - అడిగినవన్నీ తెస్తాడూ

రేపో మాపో వస్తాడూ

వస్తాడూ - వింటాడూ

నీ మువ్వలమ్రోతలు వింటాడూ నీ మువ్వలమ్రోతలు వింటాడు

తెస్తాడు నీ కిస్తాడూ

వెన్న మీగడ లిస్తాడు వెన్న మీగడ లిస్తాడు

వస్తాడే మాబావ వస్తాడే వస్తాడే మాబావా

వచ్చేతాడే వచ్చేస్తాడే

హాహాహాహా హాహాహాహా నన్ను పెళ్లిచేసుకుంటాడే॥

# సుమంగళి

★ బిచ్చగాడు:—

ఈ విశంతువుల జీవనరకమును చూచి నైచెదవు న్యాయమా
మానవకల్పన మాన్పలేని నీ బ్రదుకే కల్పనగాదా।
దయామయముగా నీమది దేవా దీనుల మొఱవినలేవా
పాలుగ్గారు పసికూనలు గొంతుకు తాళిగట్టుమనినారా
ఋణముదీర్చి పతులీ భువివీడిన దోషులు ఈ పసి తావా
దయామయముగా నీమది దేవా దీనుల మొఱవి లేవా॥

★ బిచ్చగాడు:—

ప్రేమమయమీ జీవనమూ త్యాగమయమీ జగమూ
ప్రేమను బ్రదికి ప్రేమకై బలియౌ త్యాగుల బ్రదుకే సఫలమూ॥
తండ్రిసుఖానికి గాంగేయుడు తా పెళ్లి మానుకోలేదా
సవతిసుఖానికి శర్మిష్ఠాసతి దాసిగ కాలేదా
మగనికోరిక దీర్పగ సుమతీ ఆత్మగౌరవము విడలేదా
పూరుడు యౌవనమీలేదా -
శిబి మైశండల మీలేదా -
కర్ణుడు కవచం మీలేదా -
బలి తన సర్వము మీలేదా -
పరసుఖమునకై స్వసుఖము విడిచే
కరత పీడలను కనలేవా - కనలేవా
ప్రేమే దైవము దైవమె ప్రేమా ప్రేమమె సుఖసాధనమౌగా -
కామము గెలిచిన ప్రేమయోగియే జీవనయాత్రకు ధ్రువతారా
ప్రేమమయమీ జీవనమూ త్యాగమయమీ జగమూ॥

ఆత్రేయ

# సుమంగళి

సోమయాజి. — "కర్మ అనుభవించక తప్పదు."

శాస్త్రి:— "శాస్త్రాచారాలు మార్చటానికి వీల్లేదు."

సత్యం:—

శాస్త్రము మతమూ సంఘాచారము స్వార్థమానవుల కల్పనలే
సంఘముచేతీ కీలుబొమ్మవై బానిసబ్రదుకూ నీకేలా
పసుపుకుంకుమా నీకూ—బాలా జన్మహక్కుగాదా॥

సరస్వతి:—

కవివై చెదవా ఈ మూఢదురాగతి న్యాయము నీవిక మానెదవా
మానవకల్పన మార్పనిచో. నీ బ్రదుకే కల్పన దేవ॥

★ ఆకాశ:—

యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥

సర & సత్యం:—

ప్రేమమయమీ జీవనమూ సౌఖ్యమయమీ జగమూ
ప్రేమమయమీ సౌఖ్యమయమీ శాంతిమయమీ జీవనమూ॥

సరస్వతి & సత్యం:—

సరస్వతి:—

మబ్బుతునకల దోమతెరచాటులోనా
అమృతమ్ము చిందు నీమోము మధురమురా
పోబోకుమా చందమామా నిలిచి మాటాడుమా చందమామా॥



# సుమంగళి

★ బిచ్చగాడు:—

పసుపుకుంకుమా నీకూ - బాలా జన్మహక్కుగాదా - బాలా॥
దేవుండయినా కాదనగలడా పసుపుకుంకుమా నీకూ॥
శాస్త్రము మతమూ సంఘాచారము స్వార్థమానవుల కల్పనలే
సంఘముచేతీ కీలుబొమ్మవై ఎన్నిరోజు లీ బానిసబ్రదుకూ॥
కరుణాహీన సమాజమునూ కరచలేవు కన్నీటా
లెమ్మిక యువతీజన రక్షణకై వేయుము రణభేరీ
పురుషులవలె స్త్రీ పుట్టగలేదా -
అందరు దేవుని సంతతికాదా -
భయమువిడుము బాలా ధర్మము గెలిచితీరు నేవేళా
పసుపు కుంకుమా నీకూ బాలా జన్మహక్కుగాదా॥

పంతులు:—

శ్లోకం॥ నమస్తే సతే తే జగత్కారణాయ।
నమస్తే చితే సర్వలోకాశ్రయాయ।
నమోద్వైత తత్వాయ ముక్తిప్రదాయ।
నమో బ్రహ్మణే వ్యాపినే శాశ్వతాయ॥

పాట :

ప్రళయపయోధిజలే ధృతవా నసి వేదం
విహితవహిత్ర చరిత్ర మఖేదం
కేశవ। ధృతదశవిధరూప
జయ జగదీశ హరే॥

